నేషనల్ కరాటే చాంపియన్ షిప్ బ్రోచర్ల ఆవిష్కరణ



మహబూబ్‌నగర్ : హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో వచ్చేనెల 18వ తేదీన జరిగే 35వ నేషనల్ లెవల్ కరాటే కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ బ్రోచర్లను సోమవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియాఫౌండర్ టోర్నీ ఆర్గనైజర్లు జహంగీర్ పాషా ఖాద్రీ, ఎండి.నవీద్ బియబానీ, టి.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈ జాతీయస్థాయి కరాటే టోర్నీలో ఉమ్మడి జిల్లాలోని కరాటే విద్యార్థులు అధిక సంఖ్యలో హజరు కావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు సయ్యద్ అక్రముల్ల హుస్సేని, ఉమర్ బిన్ తయ్యబ్,జి..కృష్ణయ్య,జహంగీర్ పాషా,కనకం యాదవ్, సాలంబిన్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం | జూలై 09, 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

నవతెలంగాణ -రాజాపూర్

మండలంలో కుచ్చర్కల్ గ్రామానికి చెందిన అంతరం రామయ్య(75) అనారోగ్యంతో మరణించారు.వారి మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి వెంకటయ్య, రాజేష్ గౌడ్, బ్యాగరీ కురుమయ్య, హరికృష్ణ గౌడ్, రాఘవేందర్, రజనీకాంత్, యాటబాలు,శ్రీకర్, షాకీర్,సమీర్‌యువసేన సభ్యులు పాల్గొన్నారు.



సీఎం ముందుకి పాలమూరు అభివృద్ధి ఎజెండా

- విద్య, వైద్యం, పెండింగ్ ప్రాజెక్టులపై రివ్యూ
- 6 జిల్లాలుగా విభజించి బంధాన్ని తెంచిన కేసీఆర్
- ఎమ్మెల్యేలు జీఎంఆర్ , యెన్నం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి ఎజెండాగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందు ఉంచుతున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలు ఈజిల్లాలోని అన్ని నియోజకవర్గాలు విద్య,వైద్యం ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా విధ్వాసానికి గురైందని ఆరోపించారు.గత పాలనలో మంత్రులు,ఎమ్మెల్యే మధ్య సమన్వయం లేక అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు.గత పాలకులు చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో చేయదని జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలందరం ఐక్యంగా కలిసి గత ప్రభుత్వం 6 జిల్లాలుగా విడగొట్టి తెంచిన బంధాన్ని కలుపుకొని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారి జిల్లాకు వస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. 12 గంటల 30 నిమిషాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెలికాప్టర్ దిగి అరగంట సేపు ముఖ్య నాయకులు అధికారులతో పరిచయం ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగే రివ్యూ మీటింగ్ లో ఈ జిల్లాలోని ప్రధాన అంశాలను ముఖ్యమంత్రి ముందు ఉంచుతున్నట్లు వారు వెల్లడించారు. పేదలకు వైద్యం ఎంతో ముఖ్యమని ప్రతి నియోజకవర్గం లో ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎందుకు నిధులు కేటాయించాలని అడుగుతామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ ని అభివృద్ధి చేస్తూ ఈ ఉమ్మడి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను పాలమూరు విశ్వవిద్యాలయం కిందికి తెచ్చేందుకు ముఖ్యమంత్రి ముందు ప్రతిపాదన పెడుతున్నట్లు వారు వెల్లడించారు. ఒక ఇంజనీరింగ్ కళాశాల మరో మెడికల్ కళాశాల లా కళాశాల పియుకు అనుబంధంగా మంజూరు చేయమని అడుగుతున్నట్లు వారు వెల్లడించారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోయిల్ సాగర్ పెండింగ్ పనులు నెట్టెంపాడు పెండింగ్ పనులు కల్వకుర్తి పెండింగ్ పనుల పైన ప్రధానంగా చర్చిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్పు మెడికల్ కాలేజీ లో మరిన్ని ఏర్పాట్లు మొదలైన అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నట్లు వారు వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలి

- మండల విద్యాధికారి మంజుల దేవి



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థి డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని, ఉపాధ్యాయులందరూ కూడా సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి మంజుల దేవి అన్నారు. మండలంలోని యూపీఎస్ కొత్తపల్లి, జెడ్పీహెచ్ఎస్ మిడ్జిల్, బోయిన్పల్లి, పీఎస్ మిడ్జిల్ బోయిన్పల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలో ప్రార్థన సమయంలో పాల్గొని విద్యార్థుల చేత ప్రార్థన చేయించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను మధ్యాహ్న భోజనం రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు డిజిటల్ క్లాసులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయులందరూ కూడా సమయపాలన పాటించాలని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు రాకుంటే తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత ఉపాధ్యాయులు లేనని ఆమె తెలిపారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

టూరిజం హోటల్ పై నిజా నిజాలు బయటపెట్టాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న టూరిజం హోటల్ ను 99 ఏండ్లు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లీజుకు తీసుకున్నారని మంత్రి చెప్పిన మాటల్లో వాస్తవం లేదని నిజానిజాలు బయట పెట్టాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మీదే కదా.. నిరూపించండి.. నేను ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని వెల్లడించారు. ఐటీ కంపెనీలు..ప్రజలు..ఉద్యోగులు వేడుకలు.. సమావేశాలు పెట్టుకునేందుకు అవసరం అయినా వసతులు అందులో ఉండేటట్లు అప్పట్లో రూపకల్పన చేసినట్లు వారు వెల్లడించారు. ఇవి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోకుండా కేవలం తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు అన్నారు. నా ఫోటో లతో ఉన్న బ్యానర్ లు ఉంటె చించి వేసినంత మాత్రాన ప్రజల గుండెల నుంచి చెరపలేరని వారు అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఐటీ కారిడార్.. జంక్షన్స్.. ట్యాంక్ బండ్..కేసీఆర్ ఎకో పార్క్.. మెడికల్ కాలేజీ.. పెద్ద ఎత్తున గురుకులాలు తీసుకొచ్చానని వాటిని ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు గత పాలనపై ఆరోపణలు మాని జిల్లా అభివృద్ధికి కోసం పనిచేయాలని హితవు పలికారు. అధికారంలోకి ఇప్పుడే వచ్చారు కదా సమయం అనుకున్నాం కానీ మీ తప్పుడు ప్రచారాలు చూసి ప్రజల వద్దకు రాక తప్పడం లేదన్నారు.మీ ఆరోపణలు ఇలాగే కొనసాగితే ప్రజాక్షేత్రంలోని మా అభివృద్ధి పనులు పెట్టి మీరు చేస్తున్న పొరపాట్లను వెల్లడిస్తామని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య,పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్ లు గణేష్, రామ్, అనంతరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,నవకాంత్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వెనుకబాటుపై సీఎం నజర్

- నేడు మహబూబ్‌నగర్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాక
- ప్రాజెక్టులతోపాటు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం సమీక్ష
- బడ్జెట్ ప్రవేశపెట్టేముందు సమీక్ష ప్రాధాన్యత
- నిధులపై సీఎంకు అధికారులు నివేదిక ఇచ్చే అవకాశం

పాలమూరు వెనుకబాటుపై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో నేడు సమీక్షించడానికి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రానున్నారు.ఇందుకు ఉమ్మడి జిల్లాలో అధికారులు వివిధ రంగాలకు చెందిన వారు అభివృద్ధి వాటికి కావలసిన నిధులు తదితర అంశాలపై బడ్జెట్ అవసరాలను సీఎంకు తెలియజేసే అవకాశాలున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన పాలమూరు రంగారెడ్డి పనుల పరిశీలన.అనంతరం అధికారులతో చర్చలు జరిగే అవకాశాలున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో నేడు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు రావడం ఇదే ప్రథమం.





మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లను పరిశీస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్,ఎస్పీ..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్నారు.కలెక్టరేట్ ఐడీఓసీ భవనంలో అధికారులతో అనేక అంశాలపై చర్చించనున్నారు.మధ్యాహ్నం 12.45 గంటలకు చేరుకున్న తర్వాత.కలెక్టరేట్ లో మహిళా శక్తి క్యాంటీన్,అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి ఉమ్మడి జిల్లా సమీక్ష నిర్వహించనున్నారు కలెక్టరేట్ లో అధికారులతో జరిగే సమీక్ష సమావేశం,క్యాంటీన్ ప్రారంభం, పక్కనే ఏర్పాటు చేసిన శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. బడ్జెట్‌కు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో చర్చించడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఏముఖ్యమంత్రి ఇలాంటి సంప్రదాయాన్ని. పాటించలేదు. ముఖ్యమంత్రి రాకతో జిల్లాకు అధిక నిధులు వస్తాయన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మధ్యలోనే ఆగిపోయింది. నిధుల కొరత ప్రాజెక్టుకు అనుమతులు న్యాయ పరమైన సమస్యలు ప్రాజెక్టును చుట్టుముట్టాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. అసంపూర్ణంగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి వెంటనే సాగునీరు ఇవ్వాలనే తలంపుతో ముందుకు సాగుతుంది. నేడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే సమీక్ష సమావేశం ప్రాధాన్యతను సతరించుకున్నది. ఇంకా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలో 5వేల కిలోమీటర్లకు పైగా రహదారులను నిర్మించాల్సి ఉంది. రహదారుల నిర్మాణం లేక అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వెళ్లడం లేదు. మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఏర్పాటుచేసి రవాణా సౌకర్యం మరిస్తే మహిళలు అసౌకర్యాలకు గురవుతారు.అందుకే జిల్లా అధికారులు చేయాల్సిన పనులు కావలసిన నిధులు తదితర అంశాలపై దృష్టి సారించి అధిక నిధులు కేటాయించే అవకాశాలున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 8వేల మందికి పైగా ఇల్లు లేని వారు ఉన్నారు. వీరందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అధికారులు కోరనున్నారు. త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ రాను ఉండడంతో ఆరు గ్యారెంటీలను అమలు చేయాల్సిం దేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలాషిస్తున్నారు.అందుకే మహాలక్ష్మి ఇందిరమ్మ గృహ పథకం,గృహజ్యోతి రుణమాఫీ, రైతుబంధు ,వంటి పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలనిఅయన కోరు తున్నారు. సంక్షేమ పథకాల అమలు విష యంలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించ రాదని ఆదేశాలు జారీ చేస్తున్నారు. నేడు జరుగుతున్న సమీక్ష సమావేశంలో జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించి అభివృద్ధి పై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలి ఆయన సూచించే అవకాశాలు ఉన్నాయి.

ప్రాజెక్టులపై ఆరా

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో నిర్మించిన ప్రాజెక్టులపై సీఎంరేవంత్‌రెడ్డి కసరత్తు చేయనన్నారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో ఉండే చివరి ఆయకట్టుకు నీరు ఇచ్చేందుకు ఉపకాల్వలు నిర్మించాల్సి ఉంది. ముఖ్యంగా కోయిల్ సాగర్ నెట్టెంపాడు బీమా తుమ్మిళ్ల గట్టు వంటి పథకాలు పూర్తి చేయడంతో పాటు మక్తల్ సమీపంలో ఉన్న సంఘం బండను పగలగొట్టి 25 వేల ఎకరాలకు సాగునీరు అందిం చాలని లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరనున్న చల్ల వెంకటరామిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఆయనతోపాటు ఆయన కృషితో గెలిచిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సైతం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేడు ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పాలమూరులో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకఎమ్మెల్యే కాంగ్రెస్ల చేరి బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చారు.ఇక మిగిలింది స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి గెలిచిన నవీన్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ నుండి ఒక్కరే మిగిలారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలన

నవతెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఇతర అధికారులతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్ నిలిపే ప్రదేశాన్ని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులతో పాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించే " సమీకృత జిల్లా అధికారుల సముదాయం " సమావేశ మందిరాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈకార్యక్రమంలో కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి జానకి, పీడీ డీఆర్డీఏ నర్సింహులు, డీపీఆర్ఓ శ్రీనివాసులు,డిఎఫ్ఓ సత్యనారాయణ,టీపీసీసీ ప్రధానకార్యదర్శి వినోద్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి





నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

వైఎస్ఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని వైఎస్సార్ విగ్రహనికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన మహానాయకుడు వైఎస్సార్‌రని కొనియాడారు. రాష్ట్రంలో నాటి కరువుకాటకాలు దూరం చేసేందుకు, జలయజ్ఞం ద్వారా పేద రైతుల కన్నీళ్లు తూడ్చే ప్రయత్నం చేశారని , ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు 108, 104, ఆరోగ్య శ్రీ సేవలకు శ్రీకారం చుట్టి ప్రపంచంలో ఎవరూ అందించలేని విధంగా ప్రతి పేదవాడికి కార్పోరేట్ లో నాణ్యమైన వైద్యం అందించారని గుర్తుచేశారు. ఆయన పేద ప్రజల కోసం చేసిన సేవలు అమోఘమన్నారు. ప్రధానంగా పాలమూరు జిల్లా కోసం అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చారని అందులో భాగంగా గోదావరి నీటిని దక్షిణ తెలంగాణా కు తీసుకువచ్చేందుకు ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని, దాని ద్వారా రంగారెడ్డి జిల్లాకు కూడా గోదావరి జలాలు అందించాలనే లక్ష్యంతో నాడు పనిచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీసీసీ కార్యదర్శి టంకర కృష్ణయ్య, బెక్కరి అనిత, సిజె బెనహర్, ఐన్‌టీయూ సి రాములు యాదవ్, ఫయామై , పీర్ మహ్మద్ సాదిక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

బాలానగర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ జయంతి వేడుకల్లో మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రఫీ, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, తదితరులు పాల్గొనారు.

ఫ్లైఓవర్ మంజూరయే.. బతుకు భారమయే

- జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ మంజూరు అయే
- బతుకుదెరువు దూరమై
- చిరు వ్యాపారుల బతుకు బరువయ్యే
- అడ్డాల కోసం వెతుకులాట



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఫ్లై ఓవర్ నిర్మించాలని గతంలో ఎన్నిసార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నపించుకున్న ఫలితం దక్కలే. ఇటీవల జాతీయ రహదారిపై బాలనగర్ బస్టాండ్ కూడలి వద్ద హైదరాబాద్ నుంచి కర్నూలు వెళుతున్న లారీ శుక్రవారం సంత రోజు అతివేగంగా వస్తు ఐదుగురు ప్రాణాలు బలికొన్నది. అదే సమయంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, కేంద్ర రవాణా శాఖ మంత్రి తో మాట్లాడి ఫ్లైఓవర్ మంజూరు చేశారు. బస్టాండ్ కూడాలి వద్ద సర్వీసు రోడ్ లో నెలకొల్పుకున్న చిరు వ్యాపారుల డబ్బాలను నేషనల్ హైవే అథారిటీ ఫ్లై ఓవర్ మంజూరైయింది బస్టాండ్ కూడాలి వద్ద ఉన్న సర్వీస్ రోడ్డులో చిరు వ్యాపారులు నెలకొల్పుకున్న డబ్బాలను తొలగించాలని నోటీసులు జారీ చేశారు. గత నెల 30వ తేదీన డబ్బాలను తొలగించుకున్నారు. ప్రస్తుతం అడ్డా లేకపోవడంతో చిరు వ్యాపారులు తమ అడ్డాల కోసం వెతుకు లాడుతున్నారు.నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ హైదరా బాదు నుంచి బెంగళూరు వరకు ఆరులైన్లు మంజూరు అయింది.ఇక్కడే ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బస్టాండ్ కోడలి వద్ద చౌరస్తా లో నెలకొల్పుకున్న మాంస ,బ్రిక్రియమ్ పూల దుకాణాలు చాయ్ డబ్బాలు. పాన్‌డబ్బాలో పండ్ల దుకాణాలు రోజువారి అడ్డాల కోసం చిరు వ్యాపారులు అడ్డాల కోసం వెతుకులాడుతున్నారు. వ్యాపారము దూరమాయే. ఎలా తినాలి. ఎట్లా బతకాలి. చిరు వ్యాపార ధరలు ఆందోళన చెందుతున్నారు.



ప్రస్తుతం అడ్డా కోసం వెతుకులాడుతున్నాం



గత కొన్ని సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారంతో జీవనం గడుపుతున్నాం. ప్రస్తుతం అడ్డా కోసం వెతుకు లాడుతున్నాం.

శిరీష ,కొబ్బరికాయల దుకాణం యజమానురాలు

నిత్యావసర వస్తువులను అమ్ముకొని బతుకుతున్నాం.

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలకు వెళ్లే రహదారి గుంట వెళ్లే ప్రయాణికుల కోసం నిత్యావసర వస్తువులను అమ్ముకొని ఇస్త కాలం గడిపే వారం అని ఫ్లైఓవర్ మంజూరు కావడంతో బతుకుదెరువు దూర మాయే రోజువారి అడ్డా కోసం వెతుకుతున్నాం.

ఫ్లై ఓవర్ నిర్మించడంతో బతుకుదెరువు దూరమాయే



మా దుకాణం ముందు కొన్ని సంవత్సరాల నుండి టీ కొట్టు తో కాలం గడుపుతూ పిల్లల చదువులు చదివిస్తూ సంసారం సాగిస్తున్నాం .ప్రస్తుతం అడ్డా కోసం వెతుకు తున్నాము ఫ్లై ఓవర్ నిర్మిం చడంతో బతుకు దెరువు దూరమాయే.

వసంత, టీ కొట్టు దారులు

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం తప్పదు

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేత మామిడి సోమయ్య



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వాకిటి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడమే తప్ప ఆచరణలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను తక్షణం పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా జాప్యం చేస్తే జర్నలిస్టుల పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు, హెల్త్ కార్డుతో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పించాలని కోరారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని అన్నారు. జర్నలిస్టులు హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా తృతీయ మహాసభ ఆగస్టు మూడో వారంలో నిర్వహించాలని జిల్లా కార్యవర్గం నిర్ణయించింది. సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, కౌన్సిల్ సభ్యుడు ఉమామహేశ్వర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండివిజయ్‌కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ రఫీ,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండీటి నర్సింహ్మా, కార్యదర్శి జి.గోపాల్, పసుపుల శ్రీనివాస్, మెట్టుకాడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన సెమిస్టర్ పరీక్ష ఫీజులను తగ్గించాలని ఆందోళన

- ఎగ్జామినేషన్ కంట్రోలర్ కి వినతి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నాలుగోవ సెమిస్టర్ కి పెంచిన పరీక్ష ఫీజులను తగ్గించాలని బీఎస్ఎం విద్యార్థులు అన్నారు.సోమవారం ఎగ్జామినేషన్ సెంటర్ ముఖ ద్వారం వద్ద బైఠాయించి అనంతరం ఎగ్జామినేషన్ కంట్రోలర్ రాజ్ కుమార్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగోవ సెమిస్టర్ కి పెంచిన పరీక్ష ఫీజులను తగ్గించాలన్నారు.లేనియెడల ఎల్లుండి మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీఎస్ఎం విద్యార్థులు రూప్ సింగ్, ప్రవీణ్, అశోక్, బాలరాజ్,మధు,నాగరాజు,శ్రావణి, సౌజన్య, నవీన, ప్రభావతి, శ్రీనివాస్, భరత్, రవి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
వనపర్తి
2
మంగళవారం | జూలై 9, 2024 | www.navatelangana.com

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి: ఎస్పీ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రక్షితా కేమూర్తి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ రక్షిత కేమూర్తి అధికారులకు సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి ఎస్పీ దరఖాస్తును స్వీకరించి వారి సమస్యలన అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు లను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీసులను మరింత చేరువ చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 13 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ తెలిపారు.

ఇంటింటా ఎన్నోవేటర్ దరఖాస్తుల స్వీకరణ: కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

మన చుట్టూ ఉన్న సమస్యలను సులభంగా పరిష్కరించే నూతన ఆవిష్కరణలపై తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం ఐడిఓసీ లోని కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ ఎం నగేష్‌తో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ 2024 6వ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ సాధారణ జీవనవిధానంలో వయస్సుతో సంబంధం లేకుండా వృత్తి, వ్యాపారాల్లో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను తమ స్వీయ ఆలోచనల ఆధారంగా స్థానికంగా ఉన్న పరికరాలతో నూతన వస్తువులను రూపొందించి ప్రదర్శించడమే దీని ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను ఇందులో సమర్పించవచ్చని అన్నారు. జిల్లాలోని ఔత్సాహికులైన ఆవిష్కర్తలు 100 పదాలతో రూపొందించిన ఇన్నోవేటర్ వివరాలు, నాలుగు ఫొటోలు, 2 వీడియోలు, ఆవిష్కర్త పేరు, వయస్సు, వృత్తి, గ్రామం, జిల్లా పేరుతో ఆగస్టు 3వ తేదీలోపు 9100678543 నెంబర్‌కు వాట్సప్ చేయాలన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల రిలే దీక్షలు



రిలే దీక్షలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 3వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ రిలే నిరాహార దీక్షలు ఈ నెల 10 వరకు కొనసాగుతాయన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 10 తెచ్చి అంగన్వాడీ టీచర్లకు రూ. లక్ష ,హెల్ప ర్లకు రూ.50 వేలు ఇస్తామని హామీనిస్తే దానికి వ్యతిరేకంగా కేసీఆర్ ప్రభుత్వం హాయంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు రాష్ట్రవ్యాప్తంగా 24 రోజులు నిరవధిక సమ్మె చేయగా కేసీఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 10 రద్దు చేస్తామని, టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ. లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని, వాలంటరీ రిటైర్మెంట్ స్కీమును అమలు చేస్తామని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆహామీలు అమలు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం పాత జీవోను యధాతథంగా అమలు చేస్తామని ప్రకటించడం పుండు మీద కారం చల్లినట్లుగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి జీవో నెంబర్ 10 రద్దుచేసి అంగన్వాడి టీచర్లకు రూ. 2 లక్షలు , హెల్పర్లకు రూ.లక్ష ఇవ్వాలని, వారి వారసులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వాలంటరీ రిటైర్మెంట్ స్కీమును అమలు చేయాలని , చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏం. రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి అర్.ఎస్. రమేష్ ,సూర్యవంశం రాము, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 10న కార్మికుల కోర్కెల దినంగా పాటించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-అమరచింత

కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా సీఐటీయూ అఖిల భారత కమిటీ పిలుపుమేరకు ఈనెల 10న కార్మికుల కోరికల దినంగా పాటించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారాధాత్తం చేసేందుకు కుట్రలు చేస్తూ కార్మికులను తీవ్ర నష్టదాయకమైన చట్టాలను అమలు చేస్తోందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్‌ని రద్దు చేయాలని, బొగ్గు గనుల వేలం నిలిపి వేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న జరగనున్న కార్మికుల కోరికల దినంను అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'ఎస్సై ఆత్మహత్యకు కారకులైన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలి'

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సీఐ, కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుంచి తొలగించి వారిపై హత్యానేరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ సోమవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బాధితుడు పైఅధికారులకు ఫిర్యాదు చేసినా వారు విచారణ చేపట్టలేదని, వారిపై కూడా తగిన చర్య తీసుకోవాలన్నారు. దళిత ఉద్యోగులకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కస్తూర్బా విద్యార్థినులకు వైద్య పరీక్షలు



విద్యార్థినులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-మదనాపురం

మండల కేంద్రంలోని కేజీబీవీలో సోవవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగాడాక్టర్ రతన్ కుమార్ విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతను పాటించి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ సూపర్‌వైజర్ రేణుక, హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, ఏఎన్ఎం నర్మద, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మసీదుల్లో కొలువుదీరిన పీర్లు



నవతెలంగాణ-అమరచింత

మండలంలోని వివిధ గ్రామాల్లోని మసీదుల్లో పీర్లు కొలువు దీరాయి. ఈ నెల 17న మొహర్రం సందర్భంగా సోమవారం అమరచింత మున్సిపాలిటీలోని పెద్ద పీర్ల మసీదు, బుక్కపీర్ల మసీదు, కాశీం తదితర పీర్ల మసీదుల్లో ముజావర్లు పీర్లను కూర్చో బెట్టి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కులమతాలకతీతంగా భక్తులు పీర్లను దర్శించుకొని మొక్కలు చెల్లించు కున్నారు.

కౌలురైతులకు 'భరోసా' ఇవ్వాలి

- రుణ అర్హత కార్డులు ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్
- రైతు సంఘం ఆధ్వర్యంలో అజ్జకొల్లు గ్రామంలో కౌలు రైతుల సర్వే



కౌలు రైతుల వివరాలు సేకరిస్తున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులకు రుణాల అర్హత కార్డులు, రైతు భరోసా అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధా న కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో కౌలు రైతుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల కు రుణార్హత కార్డులు, రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకుల సర్వే ప్రకారం 24లక్షల మంది కౌలు రైతులు 35 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారని, గత ప్రభుత్వం వచ్చిన కొత్తలో మొదటి 2 సంవత్సరాలు కౌలు రైతులకు రుణ అర్హత కార్డు ఇచ్చినా రుణాలు మాత్రం రూ.23 కోట్లకు మించలేదన్నారు. రు. తరువాత ఐదుగురి రైతులతో జాయింట్ ఎలిజిబిలిటీ సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. నేడు కౌలు రైతులు పంటరుణాలు పంటల బీమా, ప్రభుత్వ పథకాలు (సబ్సిడీ), ప్రకృతి వైపరాత్యాల పరిహారం ఇవ్వాలని కోరుతున్నారన్నారు. రుణాల అర్హత కార్డులు, రైతు భరోసా వల్ల భూయజమానుల హక్కులకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. కౌలు రైతులు లోన్ ఎలిజబిలిటీ కార్డును భూ యజమానికి వ్యతిరేకంగాఎలాంటి సాక్షంగా వినియోగించరాదు అనే నిబంధన ఉందన్నారు. అందువల్ల రుణ అర్హతకార్డుల వల్ల రైతులకు ఎలాంటి నష్టం, ప్రమాదం లేదన్నారు. ఈ పథకాలను అమలు చేయాలని కౌలు రైతులు గత దశాబ్ద కాలంగా కోరుతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పైగా కౌలుదార్లను, వాస్తవ సాగుదార్లను తొలగిస్తూ ధరణలో చట్ట సవరణ చేసిందన్నారు.

1971 పాస్ పుస్తకాల చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తివేసిందన్నారు. ఈ చట్ట ప్రకారం సాగుదారుకు, కౌలుదారుకు కూడా పాస్ పుస్తకం ఇవ్వాలన్నారు. చట్ట సవరణతో కౌలు రైతులు తమ వాస్తవ సాగు హక్కును కోల్పోయారన్నారు. రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యాని ఫెస్టోలో కౌలు దారులకు రైతు భరోసా, పంట రుణాలు, పంటల బీమా వర్తింప చేస్తానని చెప్పిందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అధీకృత లైసెన్స్ రైతు చట్టం - 2011ను అమలు చేస్తానని ప్రకటించిందన్నారు. గత ప్రభుత్వాలు కౌలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు జరుపకపోవడం వల్ల ఆ రైతులు ఎక్కువ మంది రుణగ్రస్తులై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలు చెల్లాచెదురు అవుతున్నాయని, కౌలుదారుల హక్కులను ఈ ప్రభుత్వాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. నిజాం పాలనలో మొట్టమొదటి సారి 1907లో కౌలుదారులకు హక్కులు కల్పిస్తూ చట్టం చేశారన్నారు. నాటి జమిందారీ వ్యవస్థలో గ్రామాలకు గ్రామాలు కౌలు చేసుకొని జీవనం సాగించాలని గుర్తు చేశారు. వారికి రక్షణ కల్పించడానికి నాటి రైతాంగం పోరాటాల వల్ల నిజాం ప్రభుత్వం చట్టాలు చేసిందన్నారు. ఆ తర్వాత భారతదేశంలో ఆంగ్లేయ ప్రభుత్వం అనేక రాష్ట్రాల్లో కౌలు చట్టాలను చేసిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో సగానికి పైగా కౌలు రైతులవే ఉంటున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాములు, విష్ణు, వెంకటేష్, చెన్నయ్య, మణివర్ధన్, మొగిలి, ఆది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరులో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అంబేద్కర్‌చౌక్‌లో వైఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్‌చందర్ మాట్లాడుతూ వైస్సార్ రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్సు సర్వీస్, ఫీజు రియింబర్స్‌మెంట్, ఆసరా పింఛన్ వంటి పథకాలు ప్రవేశ పెట్టి బడుగుల సంక్షేమానికి పాటు పడారని కొనియాడారు. ఆయన ఆశ యాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ నాయక లు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో...

పెబ్బేరు: మండల కేంద్రంలో వైఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెఘారెడ్డి వర్గం నాయకులు సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డివర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్ సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో వనపర్తి బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్‌సాగర్, మాజీ సర్పంచులు రవీందర్ నాయుడు, సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, రాములు యాదవ్, దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు అక్కమ్మ, ఎల్లాస్వామి, సునీల్, వినయ్, యుగేందర్ రెడ్డి, షకీల్, సర్వేష్, డైరెక్టర్ రాములు, రామన్ గౌడ్, భగవంతు, పట్టణ అధ్యక్షుడు వెంకటరాములు, సింగిల్ విండో అధ్యక్షుడు గౌని కోదండరామిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, కృపాకర్ రెడ్డి, సహదేవుడు సత్యారెడ్డి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తిరూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమ వారం వైఎ స్సార్ జయంతిని పురస్కరించుకొని హైద రాబాద్ మాదాపూర్‌లో గల అయ్యప్ప సొసైటీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ, నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాల ను ప్రవేశపెట్టి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ నాయకులు సురే ష్ నాయక్, ప్రేమ్ యాదవ్, డి.నగేష్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మసీదు స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి

అమరచింత: మున్సిపాలిటీలోని పదోవ వార్డులోని అడ్డాకుల ఖాసిం పీర్ల మసీదు స్థలాన్ని కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జామియా మసీదు కమిటీ, ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఏండ్లుగా శిథిలమైన అడ్డాకుల కాశీం పీర్ల మసీదు ఖాళీ స్థలంలో అప్పట్లో గద్వాలకు చెందిన రాములు హోటల్ వేసుకొని జీవనం సాగించే వారన్నారు. ఇప్పుడు రాములు వారసులు ఆ స్థలం మాదేనంటూ ఇంటి నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారన్నారు. విచారణ జరిపించి కాశీం పీర్ల మసీదు స్థలం కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ నాయకులు తౌఫిక్, షేక్ పాషా, అక్రు, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల జారీపై సమాచారం లేదు

ఆత్మకూరు: కొత్త రేషన్ కార్డులు, ఆహార భద్రత కార్డుల జారీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం అందలేదని తాసీల్దారు రాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. చాలా మంది రేషన్ కార్డు దరఖాస్తు విషయంపై కార్యాలయానికి వస్తున్నారని అయితే ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదన్నారు. కావున ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం తగదు

ఆత్మకూరు: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఒక వర్గం వారికి వ్యతిరేకంగా వాట్సాఆప్ గ్రూపల్ పోస్ట్ పెట్టినట్లు అసత్యపు ప్రచారం చేయడం తగదని మం డల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎలాంటి పోస్టింగ్‌లు పెట్టలేదని కొందరు పని కటుకొని అసత్యపు వార్తలు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా పని చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాలను ఖండిస్తున్నామన్నారు.సమావేశంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్, రాఘవేంద్ర, శ్రీనివాసులు ,మధు, మహమద్, నిరంజన్, గడ్డం శ్రీనివాసులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడడం మన బాధ్యత

వనపర్తి రూరల్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కృష్ణసాగర్ అన్నారు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ముత్తూట్ ఫిన్ కార్ప్ గోల్డ్ బ్యాంకుకు వచ్చిన కృష్ణా సాగర్‌ను ఆ బ్రాంచ్ మేనేజర్ సత్కరించారు ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నరసింహ మాట్లాడుతూ పర్యావరణ రక్షణను బాధ్యతగా తీసుకొని అల్లంపూర్ నుండి హైదరాబాద్ వరకు నడక యాత్ర ప్రారంభించి ఎన్నో గ్రామాల్లో పర్యావరణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కృష్ణ సాగర్ ను అభినందించడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యాదగిరి, స్టాఫ్ ఎస్ రాఘవ్, అంజలి, సి ఆంజనేయులు హెూంగార్డు నరసింహ లక్ష్మి, రవి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మేఘా వర్సెస్ చిన్నారెడ్డి

- సోషల్ మీడియా ద్వారా ఇరువర్గాల విమర్శలు
- సీఎం కల్పించుకోవాలంటున్న నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఈవర్గపోరు పార్టీకి నష్టం కల్గించేలా ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్పించుకొని సమస్యను పరిష్కరించకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు కష్టాకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో శ్రేణులు సంబరపడ్డారు. కానీ వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన చిన్నారెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమన్నట్లుగాఉంది. ఇద్దరు నాయకుల మన స్పర్ధలతో నాయకులు, కార్యాకర్తలు రెండు వర్గాలు గా ఏర్పడి వేరువేరుగా కార్యక్రమాలు చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొదట చిన్నారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినట్లు ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం తర్వాత మమేఘారెడ్డికి బీఫాం ఇచ్చింది. అప్పటి నుంచి ఇద్దరు నాయకుల మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఓడించి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలు పొందారు. అప్పటినుండి ఇప్పటి వరకు వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు వర్గాలుగా చీలి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఘనపూర్ మండల పర్యటనలో చిన్నారెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు మేఘారెడ్డి వర్గం భావిస్తున్న ఎమ్మెల్యే వర్గం చిన్నారెడ్డిపై సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు చేశారు. చిన్నారెడ్డి తన తనయుడిని రాజకీయాల్లో ఉంచి చక్రం తిప్పాలని ఉద్దేశంతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న చిన్నా రెడ్డిపై దాడులు సైతం చేసిన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం ఎంతవరకు సమంజసమని మేఘారెడ్డి వర్గం పత్రికలు, సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలైనా ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేనే చేయాల్సి ఉందని ఎలాంటి హెూదాలో ఉన్న వారైనా ముఖ్య అతిథులుగా మాత్రమే ఉంటారని వారంటున్నారు. ఎమ్మెల్యేను కాదని చిన్నారెడ్డి ఎలా ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తారని మేఘారెడ్డి వర్గం ప్రశ్నిస్తుంది. అయితే గత 40 సంవత్సరాలుగా వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ అంటేనే చిన్నారెడ్డి అని ఆయన వర్గం చెప్పుకుంటున్నారు. ఎమ్మె ల్యే మేఘా రెడ్డి ప్రతిష్ట ఓర్వలేకే, చిన్నారెడ్డి ఆయన వర్గం ఇలా చేస్తున్నారని ఎమ్మెల్యే వర్గం ఆ రోపిస్తున్నారు. రెండు వర్గాల విమర్శలు ప్రతి విమర్శలు ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం తప్పదని పార్టీ శ్రేణులు అంటున్నారు. మంగళవారం ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గంలోని వర్గ పోరును నివారించేలా చూడాలని కోరుతున్నారు.

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం.నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ హాల్లో, జెడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించిఆన్లైన్‌లో నమోదు చేయాలని, పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు, లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత మేధావి కామ్రేడ్ జ్యోతిబసు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్



వనపర్తి : కమ్యూనిస్టులకు ఆదర్శ మూర్తి, మహోన్నత మేధావి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ జ్యోతిబసు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ అన్నారు. సోమవారం జ్యోతిబసు 110వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో 30 ఏళ్లు ఆదర్శవంతమైన పాలన అందించి జ్యోతిబసు చరిత్ర సృష్టించారని ఆయన అన్నారు. నమ్మిన సిద్ధాంతాలను కడవరకూ ఆచరించి చూపిన మహానేత అన్నారు. అలాంటి నాయకుడిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ మెంబర్ ఏ లక్ష్మి, సాయిలీల, ఉమా, సుగుణమ్మ బాలస్వామి, నడిపి కురుమయ్య, చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అవినీతిపై ఫిర్యాదు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలంటూ రెండో వార్డు కౌన్సిలర్ మంద అక్కమ్మ సోమవారం ప్రజావాణిలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ట్లు తెలిపారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ కుమ్మక్కై నకిలీ బిల్లులతో నిధు లు పక్కదారి పట్టించారని ఫిర్యా దులో పేర్కొన్నా రు. గత శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిధుల వినియోగంపై తాను ప్రశ్నిం చగా సరైన సమాధానం చెప్పలేదని ఆమె ఆరోపించారు. పెబ్బేరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలని ఆమె కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

ప్రజల మధ్యేఉండి సేవలందించాం

- మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ-మదనాపురం

గత పదేండ్లుగా ప్రజల మధ్యే ఉండి సేవలందించామని మదనాపురం మండల మాజీ జెడ్పీటీసీ మహానంది కృష్ణయ్య యాదవ్ అన్నారు. సోమవారం దేవరకద్ర నియోజకవర్గం అన్నసాగర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికలో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో ప్రజలు ఆశీర్వదించి జెడ్పీటీసీగా గెలిపించారని గుర్తు చేశారు. ఇటీవల పదవీ కాలం ముగిసిందని ఇక మీద పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ పార్టీకి చేసిన సేవలను కొనియాడుతూ మాజీ ఎమ్మె ల్యే ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు బిట్టి యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ మాజీ సభ్యుడు చాంద్ పాషా, నాయకులు విజయేందర్ రెడ్డి,కొత్తపల్లి మాసన్న, కరగడ్డ మల్లేష్, ఎద్దుల లక్ష్మన్న, మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
మంగళవారం | జూలై 09, 2024 | www.navatelangana.com

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యం లో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ భృతి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, కృష్ణ, రాజు నాయక్, ప్రేమ్, పాండు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

దళిత ఎస్సై మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ- కల్వకుర్తి



దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశురాములు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల వేధింపులను తట్టుకోలేక ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేవీపీఎస్ నాయకులు సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ మరణానికి కారణమైన సీఐ జితేందర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పులిజాల అశోక్, కురుమయ్య, బాలయ్య, ప్రవీణ్ కుమార్, బాల్ రెడ్డి, చెన్నకేశవులు, మాధవ్, కిరణ్ కుమార్, జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ- కందనూలు

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్ బలముల ప్రేమ్ కుమార్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్య అధికారి సూపర్డెంట్ కి వినతి పత్రం ఇచ్చారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌనిక వసతులు లేనటువంటి పరిస్థితులు నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నవి, ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ తాగునీరు, బాత్రూం సమస్యలు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. వీటి విషయంపై ఉన్నత అధికారులు తక్షణమే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, స్టీఫెన్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ

కోడేరు : ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కోడేర్ మండలం ఖానాపూర్ గ్రామం లో ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మండల కోఆర్డినేటర్ అది,చంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ ఎఫ్ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ 2012లో స్థాపించి బాలల హక్కులపై బాల్య వివాహాలపై మహిళా చట్టాలపై రైతుల విషయాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు వస్తుందని అన్నారు. అనంతరం సరుకుల పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టడం ఎంతో సంతోషకరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ డి ఎస్ క్లస్టర్ కోఆర్డినేటర్ రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

నకిలి విత్తనాలు మందులమ్మే షాపులపై చర్యలు తీసుకోవాలి : రైతు సంఘం

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



నక్కిలి విత్తనాలు మందులు అమ్మే షాపులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు: బి బాల పీర్, అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వోకి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక మంలో రైతు సంఘం నాయకులు రాముడు, వెంకటస్వామి, బాలయ్య లింగమ్మ, ఆవాస్ సంగం జిల్లా కన్వీనర్ సలీం, కేవీపిఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.

నవతెలంగాణ- వంగూరు



ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు కోరారు. ఆయన సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శృతి కి ఆశ వర్కర్లతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడం పూర్తిగా విఫలమైనదని విమర్శించారు. 19 సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందిస్తున్న నెలకు 9వేల రూపాయల వేతనంతో కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్‌యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ మండల నాయకురాలు లక్ష్మమ్మ పద్మ సిఐటియు మండల నాయకులు రాఘవేందర్ పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - వంగూరు

అశ్వరావుపేట ఎస్సై శ్రీరామ్ శ్రీనివాస్ దళిత వర్గానికి చెందిన వ్యక్తి పేద కుటుంబంలో పుట్టి బాగా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించుకొని నిజాయితీగా ప్రజలందరికీ అందుబాటులో ఉండడంతో పై అధికారి సీఐ జితేందర్ రెడ్డి కారణమైన మరికొందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు ఆధ్వర్యంలో సోమవారం తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు వెంకటయ్య కార్యదర్శి కెవిపిఎస్ పోరాట సంఘం మండల కార్యదర్శి అశోక్ ఏఐ ఏడబ్ల్యూ సభ్యులు బాలస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నిరంజన్ మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మల్లేష్, బాలస్వామి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

విద్యార్థి ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ కందనూలు

విద్యార్థులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని కుమ్మర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య శిలరెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలపై సమీక్షలు నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాయకులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

వార్డులో కరెంట్ సమస్య లేకుండా చేస్తా : కౌన్సిలర్

కొల్లాపూర్ : గౌరవ మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో కొల్లాపూర్ పట్టణంలో 11వ వార్డులో కరెంట్ సమస్యలు లేకుండా చేస్తానని వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ అన్నారు.విద్యుత్ శాఖ ఏ.ఇ. రాకేష్ రెడ్డి ,11వ వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ వార్డ్ లో పర్యటిస్తూ కరెంట్ సమస్య ,సింగిల్ ఫేస్ వైర్ లు ఎక్కడైతే కిందికి వేలాడుతూ ఉన్నాయో వాటిని సరిచేసి కరెంట్ సమస్య లేకుండా చేస్తామని తెలిపారు.అదేవిధంగా వార్డులో 11కేవీ సమస్య తీవ్రంగా ఉన్నదని,,వాటిని వార్డులో నుండి తొలగించి మెయిన్ రోడ్ వైపు పెట్టాలని విద్యుత్ శాఖ ఏ.ఇని ఈ సందర్భంగా కౌన్సిలర్ కోరడం జరిగింది.వార్డు లో విద్యుత్ కు సంబంధించి ఏమైనా నిధులు అవసరం అయితే ఎస్టిమేషన్ వేయించి ఎంత అవసరం అవుతాయో అన్ని నిధులను మంత్రి సహకారంతో తెచ్చుకుందామని వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



కందనూలు : ప్రజావాణి ఫిర్యాదులనుపరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు వివిధ శాఖల్లో సమస్యల పరిష్కారానికి మొత్తం 68 ఫిర్యాదులు అందాయని, వాటిని పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ కే సీతారామారావు,సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో చంద్రశేఖర్ లు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను వాట్సప్ ద్వారా పంపాలి

స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను రూపొందించి వాట్సప్ ద్వారా పంపాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణ ప్రచార గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూనాగర్ కర్నూల్ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు, స్థానిక సమస్యలు పరిష్కరించే దిశగా తదితర అంశాల ఆవిష్కరణలను రూపొందించి ఆగస్టు 3వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రదర్శన యొక్క ఆవిష్కరణపై రెండు నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటోలు, 100 పదాలతో ఆసక్తి గల ఔత్సాహికులు 91006-78543 నెంబర్‌కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు 3లోగా పంపాల్సివుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు దరఖాస్తు చేయుటపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇ డిస్టిక్ మేనేజర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జీవో 10ని రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

నవతెలంగాణ కందనూలు



అంగన్వాడి ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు పెన్షన్ 5000 రూపాయలు చెల్లించి వారిని ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయం ముందు రిలే దీక్షలు ప్రారంభించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఆ సమ్మె సందర్భంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని మరియు పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అనంతరం రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు మరియు ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించడం జరిగిందని దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్కులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్యఅని ఆమె అన్నారు.ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య,అంగన్వాడి టీచర్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు, రాధమ్మ సీతమ్మ, సరోజమ్మ, అండలమ్మ, పద్మ, లక్ష్మీ, బాలమ్మ, చెన్నమ్మ, పాల్గొన్నారు.

ఈశ్వరమ్మ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్

నవతెలంగాణ కొల్లాపూర్



కొల్లాపూర్ మండల సమీపంలో 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి మొల్ల చింతపల్లి చెంచు కాలనీలో చెంచు ఈశ్వరమ్మ సంఘటన దగ్గర వచ్చి వారి సమస్యలు బాధితులతో అడిగి తెలుసుకోవడం జరిగింది.తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ చెంచు బాధితులతో మాట్లాడుతూ ఈశ్వరమ్మ సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటని ఈశ్వరమ్మ కు జరిగిన దాడి చేసిన వ్యక్తులపై కఠినంగా శిక్షించాలని జీవిత కారాగార శిక్ష విధించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఆ కుటుంబానికి 10 ఎకరాల భూమి ఇవ్వాలని కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నివాసం ఉండడానికి కొంప లేనటువంటి ఈశ్వరమ్మకు ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ఈశ్వరమ్మ ముగ్గురు ఆడపిల్లలకు ప్రభుత్వ రీత్యా పై చదువులకు ప్రభుత్వమే భరించాలని ఈ సందర్భంగా అడవుల జంతువుల వలె చెంచు కుటుంబాలు ఒక జంతువుగా జీవిస్తున్నారని చెంచు కాలనీలో 40 కుటుంబాలు భ్రమరాంబ కాలనీలో 80 కుటుంబాలు అడవులలో జీవిస్తున్న 16 పెంటలలో జీవిస్తున్న చెంచులు మొల చింతపల్లి గ్రామ భ్రమరాంబ కాలనీ చాలామంది చెంచులకు ఉండడానికి ఇల్లు లేక ప్రైవేట్ సంస్థ ఆర్డిటి వాళ్లు మాకు కొంత మేలు చేశారని కానీ ప్రభుత్వపరంగా ఏనాటికి మాకు ఇప్పటి వరకు ఇల్లు రాలేదని చాలామందికి రేషన్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఆధార్ కార్డులు లేనటువంటి వాళ్ళు ఉన్నారని ఒంటరి మహిళలు కి కూడా పెన్షన్లు లేవని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు అదేవిధంగా చెంచు సమస్యలు విన్నవించడానికి ఐ టి డి ఏ పోస్టు ఖాళీగా ఉన్నందువల్ల ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన ఐటీడీఏ పోస్ట్ ఖాళీగా ఉన్నందువల్ల వారి సమస్యల వినిపించుకోవడానికి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక చెంచు సమస్యలు ఎక్కడికక్కడ ఉన్నాయని వెంటనే ఐటిడిఏ పోస్టు భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈశ్వరమ్మ సమస్య కొంతమంది దుండగులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెంచు మహిళలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వెంకటస్వామి శివ బాలయ్య మహిళలు అంజనమ్మ మెరుపుల లక్ష్మి చెన్నమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలను ప్రత్యేక గుర్తించాలి

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి.

జిల్లాలో ప్రకటించిన ఏఎన్ఎం పోస్టుల్లో ఆశలను ప్రత్యేక గుర్తించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వనస్వతి కి, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనారాయణ లకు వినతి పత్రాన్ని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ఆధ్వర్యంలో సోమవారం మండల ఆశా వర్కర్ల తో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్మెంట్ లో ఎన్నో సంవత్సరాలుగా పది 15 సంవత్సరాలు ఆశా కార్యకర్తలు పని చేస్తున్నారు కనుక ఇప్పుడు జిల్లాలో ప్రకటించిన ఏ ఎన్ ఎం పోస్టుల్లో ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశ కార్యకర్తలను ప్రత్యే గంగ గుర్తించి వెయిటేజీ ఇవ్వాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో మండల పిహెచ్ సి అధ్యక్షురాలు రాణి, బాలీశ్వరమ్మ, మల్లీశ్వరి, అలివేల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రజత పతకం సాధించిన ఎం ఎస్ ఎన్ పాఠశాల విద్యార్థి



నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని ఎం ఎస్ ఎన్ ఎక్స్ గ్రామర్ హై స్కూల్ కు చెందిన ఆర్ శివరామకృష్ణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో రజత పథకం సాధించారు. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ లో రాష్ట్ర స్థాయిలో 10 ఇయర్స్ 300 మీటర్ల అథ్లెటిక్స్ విభాగంలో రజత పథకం సాధించారు. పాఠశాల కరస్పాం డెంట్ సీఎం రెడ్డి , ప్రిన్సిపల్ వెంకటయ్య, ఉపాధ్యాయ మన్సూర్ ఖాన్, విద్యార్థిని అభినందించారు.

మనసున్న మారాజు వైయస్సార్..

నవతెలంగాణ - ఊరుకొండ



కల్వకుర్తిలో..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. ప్రజా నాయకుడు తుది శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన పేదల పెన్నిధి.. మనసున్న మారాజు.. మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దుబ్బ యాదయ్య, బంగారయ్య, రాధాకృష్ణ ఆరిఫ్, తేజ, అరుణ్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజా నేతకు ఘనంగా నివాళులర్పించారు. ప్రధాన రహదారిపై వైయస్సార్ చిత్రపటాని ఉంచి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, రజాక్, దేవస్వామి, ముబారక్, దామోదర్ రెడ్డి, దోమ వెంకటేష్, వున్నారు.

వంగూరు : స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు వంగూరు మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ , సీనియర్ నాయకులు యాదగిరిరావు జనార్దన్ షేర్ ఖాన్ గెలవాల్ రావు గఫూర్ గెలవయ్య నందు లక్ష్మయ్య శ్యామ్ రమేష్ మల్లయ్య గౌడ్ రవి దశరథం తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాని యాదవ్, పాండురంగారెడ్డి తదితరులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలం అంబేద్కర్ చౌరస్తాలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ బిజినాపల్లి మండలం అధ్యక్షులు మిద్దె రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్వతాలు మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటస్వామి, వట్టెంమాజీ సర్పంచ్ అమృత రెడ్డి, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి నజీర్, గుడ్లునర్వ రామచందర్, మహదేవన్ పెట్ డిప్యూటీ సర్పంచ్ బలపిర్,అల్లిపూర్ డిప్యూటీ సర్పంచ్ వెంకట్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

చెంచుగూడెం ఆశ్రమ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ - బల్మూరు



మండల పరిధిలోని చెంచుగూడెం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మరియు ప్రాథమిక పాఠశాలలో ఏటిడిఏ అదనపు అధికారి యాదమ్మ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం, విద్యార్థుల చదువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందించాలని ఎలాంటి అనారోగ్య పరిస్థితులు రాకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి సత్ప్రవర్తనతో విద్య బుద్ధులు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలకు బదిలీలపై వచ్చిన కొత్త నూతన ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయ సిబ్బంది అధికారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను నిర్వహణను పాఠశాల పారిశుద్ధ్యన్ని పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

కాలనీలో సెల్ టవర్ నిర్మాణం చేయొద్దని ప్రజావాణిలో ఫిర్యాదు

అచ్చంపేట : పట్టణంలోని 17వ వార్డులో ఓ ఇంటి పైన సెల్ టవర్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి అనుమతులు ఇవ్వొద్దని కాలనీవాసులుకలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రజలు నివాసం ఉండే ప్రాంతంలో సెంటరు ఏర్పాటు చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, చిన్నపిల్లలపై రేడియేషన్ ప్రభవం తీవ్రంగా ఉంటుందని ఫిర్యాదులు పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఇటి స్థలాలు అమ్మకాలు కొనుగోలు చేయడానికి ఎవరు ముందుకు రారని వారు తెలిపారు. సెల్ టవర్ నిర్మాణం చేయొద్దని మునిసిపల్ అధికారులకు, స్థానిక పోలీస్ స్టేషన్లో, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలనీవాసులు సూరయ్య, పర్వతాలు, శేఖర్, అశోక్, అంజి ,శివ, పర్వతాలు తదితరులు ఉన్నారు.

పోలీసు ప్రజావాణికి 14 ఫిర్యాదులు

నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 14 మంది ఫిర్యాదులు అందించారు. భూమి పంచాయతీలు ఆరు (06), భార్యాభర్తల గొడవలు రెండు (02), ఇతర సమస్యలపై న్యాయం గురించి ఆరు (06) ఫిర్యాదులు కార్యాలయానికి వచ్చాయన్నారు.. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా కలిసి వారితో మాట్లాడారు. ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఉన్నతాధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ముగిసిన ఎంసెట్ ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోనిపాలెం శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలలో గత మూడు రోజులుగా ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన నేటితో ముగిసిందని ఎప్ సెట్ ఎంసెట్ జిల్లా కోఆర్డినేటర్ పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విద్యారాణి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు రోజులల్లో స్లాట్ బుకింగ్ చేసుకున్న 877 మంది విద్యార్థులకు గాను 864 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 6వ తేదిన 305 మంది విద్యార్థులకు గాను303 మంది విద్యార్థులు, 7 వ తేదీన 302 మంది విద్యార్థులకు గాను 293 మంది విద్యార్థులు, 8 వ తేదిన 270 గాను 268 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్. మునిసిపాలిటీలో ప్రజలు అధికంగా విద్యుత్ మురికి కాలువల మరియు చెత్త బండ్ల నిర్వహణపై ఫిర్యాదులు చేస్తున్నారని కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కౌన్సిలర్ల సహకారంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సూచించారు సోమవారం మునిసిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం విస్తరిస్తున్న సందర్భంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి తన వద్దకు తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా మెడికల్ కళాశాల స్థాయిని పెంచేం దుకు 300 నుంచి 600కు అనుమతులు నివ్వడం జరిగిందని త్వరలో ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా పూర్తి ప్రతిపాదనలను సిద్ధం చేసి అను మతులు తీసుకుంటామని త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. శాని టేషన్ సమస్య పట్టణంలో అధికంగా ఉందని జిల్లా ఆసుపత్రిలో కూడా నెల కొని ఉందని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేయడం జరు గుతుందని ముఖ్యంగా మున్సిపల్ అధికారులు ఫిర్యాదులకు స్పందించాలని ఆదేశించారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...

తిమ్మాజిపేట : మండలంలో మారేపల్లి గ్రామానికి చెందిన కుంకుట్ల మల్లమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరాలపల్లి మనోహర్ దంపతులు మృతురాలి గృహానికి వెళ్లి సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వున్నారు.

తాత్కాలిక పరిష్కారం చూపండి

నవతెలంగాణ పెంట్లవెల్లి:

మండల కేంద్రంలోని పెంట్లవెల్లి మరియు పెబ్బేరు ప్రధాన రహదారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. వర్షాకాలం రీత్యా రోడ్లు అంత బురదమయంగా మారాయి. సోమవారం ఉదయం కొల్లాపూర్ నుండి పెబ్బేరుకు వెళ్లే ఆర్టిసి బస్సు పెంట్లవెల్లి చౌట చెరువు దగ్గర ఎదురుంగ వచ్చే వాహనానికి సైడ్ ఇవ్వడంతో బస్సు దిగబడి పోయింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడ్డారు. గతంలో చేపట్టినటువంటి చౌట చెరువు కట్ట డబల్ రోడ్డు పనులను మరింత వేగవంతం చేసి వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వారు కోరారు. ఈ సమస్యకు వర్ష కాలం రీత్యా తాత్కాలిక పరిష్కారమైన అందించాలని వాహనదారులు ప్రభుత్వాన్ని కోరారు.



నవతెలంగాణ
4
నమ్మిన తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం జూలై 09, 2024 www.navatelangana.com

విద్యార్థులు లక్ష్యాన్ని.. నిర్దేశించుకుని ముందుకు సాగాలి

• ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి



నవతెలంగాణ - మరికల్

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఎంపీ డీ కే అరుణ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డిలు అన్నారు. సోమవారం మరికల్ మండలం పసుపుల సమీపంలో రూ .335.00 లక్షలతో నిర్మించిన కస్తూరిబా బాలికల గురుకుల విద్యాలయ భవన సముదాయాన్ని ఎంపీ తోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగామహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఎంచుకొని విద్యలో రాణించాలని అన్నారు. సోమవారం చాలా మంచి రోజు అని ప్రతి బాలిక కష్టపడి లక్ష్యంతో చదవాలన్నారు. కేజీబీవీ లలో చదివిన వారు ఉన్నత స్థానంలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని చదవాలన్నారు. ప్రతి అమ్మాయి తల్లిదండ్రులు గర్వపడేలా మంచిగా చద వాలని సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని అన్నారు. ఇంటర్మీడియట్ తరగతులు కూడా త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లా డుతూ.. ఆడపిల్లలు చదువు దూరం కావద్దని కచ్చూర్బా పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే చిట్టెం పనికా రెడ్డి అన్నారు. మీ కష్టాలు తెలుసుకొని కేజీబీవీ పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని , మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. త్వరలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి అందరి ఆశయాలు నెరవేర్చాలన్నారు. పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో ఎంపీ,ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి, మొక్కలు నాటారు. అనంతరం ఎంపీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీ సీడీ ఓ అనురాధ, ఎంఈ ఓ అంజలి, తహసీల్దారు సునీత, ఎస్ఓ రాజ్యలక్ష్మి ఎంపీడీఓ పావని, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్,మండల అధ్యక్షులు బీ వీరన్న, బీజేవైఎం నాయకులు , అడ్వకేట్ అయ్యప్ప, ఉమేష్, తిరుపతి రెడ్డి, నర్సం గౌడ్, భాస్కర్ రెడ్డి, ఎం వేణు, ఎస్ మోహన్ రెడ్డి, సురేష్, మండల పరిధిలోని వివిధ గ్రామాల ,ప్రజాప్రతినిధులు విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారము కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, వార్డ్ నెంబర్ 12 కౌన్సిలర్ వరలక్ష్మి కథలప్ప (కార్తీక్) చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నారాయణపేట పట్టణంలో మొత్తం 71 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, నారాయణపేట మండలంలోని గ్రామాల లబ్ధిదారులకు కోటకొండ, తిరుమలాపూర్, అభంగాపూర్, బొమ్మన్ పాడు, అప్పి రెడ్డి పల్లి, సేర్నెపల్లి, సింగారం, జాజాపూర్, బైరంకొండ గ్రామాల లబ్ధిదారులకు 171 కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తాసిల్దార్, చైర్ పర్సన్, వివిధ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మరికల్

సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 57 చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి గ్రామగ్రామాన ప్రజల సమస్యలు తెలుసుకున్నామని అన్నారు. మరికల్ ,ఎలిగండ్ల ,పసుపుల, రాకొండ, పసుపుల, పూసల్పాడు ,పీసీ కుంట , మాధవరం, తీలేరు ,పల్లె గడ్డ, విజయ కమార్ రెడ్డి, మనోహర్ రవి , మల్లేష్, వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ,శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, గోపాల్ రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బి. వీరన్న, ఓబీసీ జిల్లా చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కాటే కొండ ఆంజనేయులు, శ్రీ కాంత్ రెడ్డి, జె మల్లయ్య కట్టప్ప, కేడీఆర్, కోప్పె నాగరాజు, యూత్ ఉపాధ్యక్షులు కే మహేష్, గోరా కాజా, పెంట మీది సత్తన్న, రాకొండ మాజీ ఉపసర్పంచ్, రాజు, నరహరి, జయసింహారెడ్డి, మాధవార్ బీమ్ రాజ్, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - ధన్వాడ

ధన్వాడ మండలకేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌చెక్కులను పంపిణీ చేశారు. ధన్వాడ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు గతరెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు సంబంధించి 113 చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు బుజ్జమ్మ , శాంతమ్మ , రజియా బేగం, సుజాత ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సింధుజ, మండలాధికారులు , మండల అధ్యక్షులు నర హరి ముదిరాజ్ , చిట్టెం రాఘవేందర్‌రెడ్డి , రహిమాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా , మం డల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్యాతూర్ పీహెచ్ సీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండలం క్యాతూరు పీహెచ్ సీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద డిమాండ్ చేశారు. సోమవారం క్యాతూరు పీహెచ్ సీ, లింగనవాయి సబ్ సెంటర్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు వారీగా ఓపి 100 నుంచి 120 వరకు వస్తున్నాయని, కాన్పులు ప్రతి నెల 30నుంచి 45 వరకు నమోదు అవుతున్నాయన్నారు. పీహెచ్ సీలో 6పడకలు సరి పోవటం లేదని, అదనంగా పెంచాలని, గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ ఇవ్వటం లేదని, స్టాఫ్ నర్సులు నలుగురు ఉండ వలసి ఉండగా 1 మాత్రమే ఉన్నారని, ఏఎన్ఎంలు 14 మంది ఉండవలసి ఉండగా, 11 మంది మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న మూడు స్టాఫ్ నర్స్ పోస్టులను, మూడు ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జీకే.సుజాత, గుమ్ముడం రాణి, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్స్ , హెల్పర్స్..

సమస్యలను పరిష్కరించాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐ టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ఎదుట చేపట్టిన అంగన్వాడీ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు సోమ వారానికి మూడవ రోజుకు చేరాయి. ఈ దీక్షలను సీఐ టీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్ ,రాజమణి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ఒకసారి గెలిచి ఒక్క రోజు పదవిలో ఉండి పదవి పోయిన తర్వాత మాజీల అయినా తర్వాత వారికి పెన్షన్లు రావడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలు కిందిస్థాయిలో తక్కువ జీతాలతో విధులు నిర్వహించిన అంగన్వాడీ హెల్పర్లు, టీచర్లు వయోపరిమితి పేరుతో వారిని ఎలాంటి ముం దస్తు ఉత్తర్వులు లేకుండా ఇంటికి పంపించడం సమంజసం కాదని అన్నారు. ఒకవేళ వారి కుటుంబాలలో చదువుకున్న వారు ఉన్నచో వారికి విధులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జీవో 10 నీ వెంటనే రద్దు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్స రాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ దాదాపు 10 వేల మంది పనిచే స్తున్నారని అన్నారు. అంగన్వాడీ ఉద్యో గుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్కు రూ.2 లక్షలు, హెల్పర్స్కు రూ.1 లక్ష పెంచుతామని, పెన్షన్ ,వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని, సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, హామీల్లో ఒక్కటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి కూడా వివరంగా ప్రభుత్వం ఐసీడీఎస్ మంత్రి, ఐసీడీఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకుపోయామని, అయినా పై అంశాలను పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయమని అన్నారు.పైగా రాష్ట్రంలో పనిచేస్తున్న అంగ న్వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా, ఏక పక్షంగా అతి తక్కువ డబ్బులు చెల్లించి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్సు జూలై 1 నుంచి ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఉద్యోగుల పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం సరైంది కాన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐసీడీఎస్ వ్యవస్థను కాపాడే అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చేటువంటి గుర్తింపు ఇదేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.? వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మమ్మ, తిమ్మమ్మ, లక్ష్మమ్మ, బాలమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : డీఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ డీఎస్పీ ఎన్. లింగయ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్. లింగయ్య సోమవారం ప్రజావాణిని పురస్కరించుకొని ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 6 మంది బాధితులు డీఎస్పీని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు సమర్పించారు. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సీఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు.. చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930ను సంప్రదించాలని అన్నారు.



ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం అయినటువంటి పోస్టర్‌లను జిల్లా కేంద్రం లోనీ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఇంటింటా ఇన్నోవేటర్ 2024 6వ ఎడిషన్ ను లాంచ్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంతో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఆర్.డి.ఓ, ఏ.ఓ. నర్సింగ్ రావు, ఈడీఎం విజయ్, టీఎస్ఐసీ జిల్లా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ ఆనంద్, అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి..



మొక్కలు విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నిక రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి మెడికల్ కాలేజీ దగ్గర వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలన్నారు. పర్యా వరణ పరిరక్షణ, వ ర్షాలు సకాలంలో పడాలంటే మొక్కలు విరివిగా పెంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

నవ తెలంగాణ - ఊట్కూర్

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బిజ్వార్ , పులిమామిడి గ్రామాలలో జరుగు తున్న పనులను ఎంపీడీవో ధనం జయ గౌడ్ సోమవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పనులు కొనసాగించాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలన్నారు.

మహిళలకు అండగా.. షీ టీమ్ పోలీసులు

• షీ టీం పోలీసు బాలరాజు



నవ తెలంగాణ - ఊట్కూర్

మహిళలకు అండగా షీ టీం పోలీసులు ఉంటారని షీ టీం పోలీసులు బాలరాజు అన్నారు. సోమవారం షీ టీమ్ పోలీసులు, భరోసా సెంటర్ టీమ్ సంయుక్తంగా మండలం, చిన్న పొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మాదకద్రవ్యాలు తదితర అంశాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరిని నమ్మరాదని ఎవరిపైనైన అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్‌లు పనిచేస్తున్నాయని అన్నారు.ఆపద సమయంలో షీ టీమ్ నంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తరఫునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , షీ టీమ్ పోలీసులు బల్ రాజ్, సమీన, భరోసా సెంటర్ టీమ్ సభ్యులు దేవి, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ అందజేత



మక్తల్ : మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో చిట్యాల గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు రాత్లావత్ తిరుమల, డీ.వెంక టేష్‌ల కుమా రుడు డీ.గౌతమ్ తేజ, జన్మదినాన్ని పురస్కరించుకొని తన సొంత ఊరి పాఠశాలలో చదువుకుంటున్న ఒకటవ తరగతి ఇరవై మంది విద్యార్థులకు బ్యాగ్స్‌ను పాఠశాల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బీ.వెంకటయ్య గౌడ్ సీనియర్ ఉపాధ్యాయులు గుడెబల్లూరు ఎల్లప్ప, చిట్యాల పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు సవిత చేతుల మీదుగా పిల్లలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విధుర్ కుమార్ వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

• బీఎస్పీ సమీక్షలో

జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



నవ తెలంగాణ - ఇటిక్యాల

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని , గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు బీఎస్పీ నాయ కులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని సందర్భంగా పార్టీ కార్యకర్తలకు సూచించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఉన్న ప్రతి గ్రామంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎన్నికలలో నీలి జెండా ఎగురవేసే విధంగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా పోటీ చేసే విధంగా కార్యకర్తలను సన్నద్ధం చేయాలన్నారు. గ్రామాలలో ప్రజలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే సిద్ధాంతలతోపాటు పార్టీ సిద్ధాంతాలను కూడా బోధించాలన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చేతనవంతం చేయాలన్నారు. ఒక మనిషికి ఒక ఓటు.. ఒక ఓటుకు ఒకే విలువ.. అనే సూత్రాన్ని ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. పార్టీని క్షేత్రస్థా యిలో బలోపేతం చేసి పార్టీ పటిష్టతకు పాటు పాడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, అల్లంపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు యామని సుంకన్న, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న, మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు మోహన్ రాజ్, ధర్మవరం రాముడు పాల్గొన్నారు.

డాక్టర్ గీతకు వైద్యరత్న పురస్కారం

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోనీ గీత ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ కు వైద్య రత్న పురస్కారం దక్కింది. సమాజంలో పేద ప్రజల బాగుకోసం జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. డాక్టర్ గీత అందించిన వైద్య సేవలను గుర్తించి వైద్య రత్న పురస్కారాన్ని హైదరాబాద్ మదర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలోరవీంద్ర భారతిలో నిర్వహించిన జాతీయ డాక్టర్స్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చేర్మెన్ డాక్టర్ చిన్న రెడ్డి రాష్ట్ర బిసి కమిషన్ చేర్మెన్ కృష్ణ మోహన్ రావులు గజ మాల శాలువతో సత్కరించి పురస్కారాన్ని అందించారు. వైద్య రత్న అవార్డు అందుకున్న డాక్టర్ గీతను పట్టణ ప్రముఖులతో పాటు వైద్యులు వ్యాపారస్తులు పలువురు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | జూలై 09, 2024 | www.navatelangana.com

ప్రతిఘటన, పోరాటాలతోనే .. సమస్యల పరిష్కారం : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతిఘటన పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. సోమవారం జూలై 10న జరిగే దేశవ్యాప్త ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ భవన నిర్మాణ కార్మికులు ఆశా వర్కర్లు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వివిధ రకాల సేవలు అందిస్తున్నారని, మళ్లీ ప్రభుత్వం కొత్తగా ఆశా వర్కర్లకు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు అదనపు పని భారాలు మోపడమే కాకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. పరీక్షలతో సంబంధం లేకుండా తక్షణమే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను నిర్మాణ రంగ కార్మికులకు ఖర్చు చేయకుండా ప్రభుత్వం నిధులను దారి మళ్లిస్తున్నదని , ప్రభుత్వ బాధ్యత రాహిత్యానికి ఇది నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని సమగ్రంగా మార్చి వేసి నిర్మాణ రంగా కార్మికులకు సంక్షేమ పథకాలను దూరం చేసే విధంగా చట్టంలో మార్పులు తీసుకొచ్చిందని విమర్శించారు. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలకు సవరణ చేస్తూ వారిని బానిసలుగా చేస్తూ దోపిడీ చేసుకుంటున్నా కేంద్ర ప్రభుత్వ ధమన నీతికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రతిఘటన పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. జూలై 10న జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ , శశి కళ , లక్ష్మి , శారద , హుస్సేనమ్మ , భవన నిర్మాణ కార్మికులు తిమ్మప్ప , లోకేష్ , వెంకటేష్ , మద్దిలేటి , రామకృష్ణ , గోవిందు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - ధరూర్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు . సోమవారం దరూర్ లోని స్థానిక వైఎస్ఆర్ చౌరస్తా లో జూలై 10 న జరిగే కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలని పిలుపు ఇస్తూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల కార్మికులకు సంఘటితం కావడానికి వీలు లేకుండా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని హరించారని అన్నారు. లేబర్ కోడ్ లతో తమ హక్కులకు భంగం వాటిల్లేతే పోరాటాలు చేయకుండా, కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టి చాకిరీకి కట్టు బానిసత్వానికి, శ్రమ దోపిడీకి గురి చేసే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లేబర్ కోడ్ లను అమలు చేయమని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలోని పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంబంధించి కొత్త జీవోలు విడుదల చేసిందని, కానీ ఆ జీవోలలో కార్మికులకు ఒక్క పైసా కూడా వేతనం పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ అనుసరిస్తున్నదని, కార్మిక వర్గ సమస్యలను చర్చించడం కోసం తక్షణమే కార్మిక సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని , వారికి ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ భ్రుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధరూర్ సీఐటీయూ మండల కన్వీనర్ మేకల నరసింహులు , దేవదాస్, ప్రవీణ్, తిమ్మప్ప , నాగరాజు , వెంకట్రములు , వినయ్ , లింగన్న, సైదన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సులకు ఇంటర్వ్యూలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

టాంకం ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ ఆఫ్ జర్మనీ ప్రభుత్వ భాష శిక్షణలో "ట్రిపుల్ వన్ ప్రాజెక్ట్" కింద ప్లేస్మెంట్ కోసం నర్సులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీ ఎన్ ఎమ్/ బీ .ఎస్. సీ. కోర్సులను 21-38 సం. వయసులోపు పూర్తి చేసిన వారు, తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాల నుంచి నర్సింగ్, ఐసీయూ, జేరియాట్రిక్స్/ ఆర్థోపెడిక్స్ /సైక్రియాట్రి/ కార్డి యాలజీ/ నియోనాటల్/ సర్జికల్ వార్డ్ మొదలైన వాటిలో కనీసం ఒకటి నుంచి మూడు సంవత్సరాలు ప్రొఫెషనల్ /క్లినికల్ అనుభవం కలిగి జర్మన్ భాష నైపుణ్యాలు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు తమ బి 1 భాష శిక్షణను భారత దేశంలో పూర్తి చేసిన తర్వాత జర్మనీలో నర్సింగ్ అసిస్టెంట్ గా పనిచేసే అవకాశం ఉంటుందని, బీ.2 గుర్తింపు పరీక్షను జర్మనీలో క్లియర్ చేసిన తర్వాత రిజిస్టర్డ్ నర్సుగా ప్రమోట్ చేయబడతారని తెలిపారు. జర్మన్ భాష శిక్షణ ఉచితంగా ఇవ్వబడుతుందని, వీరికి కనీస వేతనం 2300-2800 యూరోలు ఓవర్ టైం అలవెన్సులు మిన హాయించి ఉంటుందని తెలిపారు. జర్మన్ భాష పరీక్షను పూర్తి చేసిన తర్వాత ఎంపికైన అభ్యర్థులకు స్టైఫెండ్ చెల్లించ బడుతుందని, ఏ.2 పరీక్షను పూర్తి చేసిన వారికి 250 యూరోలు , బి1 పరీక్ష ను పూర్తి చేసిన వారికి 250 యురోలు, వీసా ఇమిగ్రేషన్ వన్ -వే-ఫ్లైట్ టికెట్ TOM-COM ద్వారా ఉచి తంగా అందించ బడతాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 9908830438/ 8919047600/ 7032379066/ 8499 990304/ 6302292450ని లేదా ఈ నెల 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 2 వ అంతస్తు,హోటల్ ది ప్లాజా, బేగంపేటలో నేరుగా వాక్ - ఇన్ చేయ వచ్చునీ, అదనపు సమాచారం కోసం www.tomcom.telangana. gov.in yi TOMCOM మొబైల్ యాప్ ద్వారా సందర్శించాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ పరిధిలోని బూరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సుదర్శన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, విజయ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి 45 ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం పోస్టర్లను కలెక్టర్ బీ.ఎం సంతోష్ సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకునే సమయం వచ్చేసిందని, ముఖ్యంగా గ్రామీణ ఆవి ష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకిత భావంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ మేరకు ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్‌ను కలెక్టర్ లాంచ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో నివసిస్తున్న వారిని, వారి అద్భుతమైన ఆలోచనలు ప్రాజెక్టులను సమర్పి ంచాలని ప్రోత్సహి స్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సర కార్యక్రమం ఇప్పటి వరకు అత్యంత విస్తృత మైనదిగా ఉండబోతోందని, విస్తృతమైన ప్రేక్షకులను చేరుకుం టుందని, మొగ్గతున్న నూతనోన్ముఖులకు బలమైన మద్దతు వ్యవస్థను అందిస్తుందన్నారు. ఈ ఏడాది వచ్చిన ఆవిష్క రణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికీ ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుందని, ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా విస్తృత ప్రేక్షకులను చేరుకునే దశగా మిగిలిపోతుందని, గ్రామీణ ఆవిష్కర్తలను సాధికార పరచడంపై దృష్టి సారించి, ఈ కార్యక్రమం 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, 3000లకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్న మవ్వాలని కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసం ధానించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరి చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తోంది - ఇన్నోవేషన్ మిత్రాలుగా. మూడు నెలల కాలానికి (జూలై-సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికా రులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు, గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటా దారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరికొత్త ఆవిష్క రణలను తీసుకురావటమే వారి లక్ష్యం అని, ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొం దించబడిందని పేర్కొన్నారు.ఆవిష్కర్తలు వారి దరఖా స్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 ఈ నంబరుకు పంపించాలని, దరఖాస్తులో ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోవాని సూచించారు. పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు. మీ వివరాలు పంపించేందుకు ఆఖరి తేది ఆగస్టు 3, 2024. ఇతర వివరాలను తెలుసుకునేందుకు వాణి బుద్ధవారపు, మేనేజర్ తెలంగాణ రాష్ట్ర ఇన్నోవాషన్ సెల్ కు కింద చూపన సెల్ నెంబర్ కు సంప్రదించాలి కోరారు. pr-tsic@telangana.gov.in 9441191829.



వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి..

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల /ధరూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశించారు. సోమవారం ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిష్టర్‌లను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స ల నిమిత్తం వచ్చిన రోగులను పలకరించి ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని, ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయు సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వంద శాంతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యా ధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.గ్రామాలలో ప్ర జలకు అవగాహన కల్పించి డెంగీ, మలేరియా లాంటి వ్యాధు లకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచా లాన్నారు. అనంతరం ఫార్మసీ స్టోర్ పరిశీలించారు. ల్యాబ్ టెస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టాక్ రిజిస్టర్ , సిజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల స్టాక్లను పరిశీలించారు. గ్రామాలలో ఎస్‌సీడీ కార్యక్రమం కింద 30 సంవత్సరాలకు పైబడిన వారిని గుర్తించి వారిలో బీ.పీ, షుగర్ లాంటి వ్యాధులను గుర్తించి అవరమైన మందులు అందజేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్ లకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాలు కల్పించాలాని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గ్యాని వెంకట్ రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనందయ్య , ఫార్మసిస్ట్ శ్రీహరి, ల్యాబ్ టెక్నీషియన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

10న కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి




నవ తెలంగాణ - ఇటిక్యాల

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 10న కార్మికుల కోర్కెల దినాన్ని పాటించాలని ఈ సందర్భంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల ద్వారా కార్మికుల కోర్కెల దినాన్ని పాటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. సోమవారం ఎర్రవల్లి చౌరస్తా లో జరిగిన బజార్ హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోన బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేళ్లుగా సాగించిన సంస్క రణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ ప్రయత్నాలు చేస్తున్నదని, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వం ప్రకటించిందని, బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదని , ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని , యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించిందని, కార్పొరేటు మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సీఐటీయూ అఖిలభారత కమిటీ నిర్ణయించిందన్నారు. దేశవ్యాప్తంగా జూలై 10న కార్మికుల కోరికల దినం పాటించి కార్మికుల నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జూలై 10న అన్ని జిల్లాలు, మండల కేంద్రాలు పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ధర్నాలు ర్యాలీలు నిరసన కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కోర్కెల దినం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గామపం చాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు అమలు చేయా లని , పీఎఫ్ , ఈఎస్ఐ బకాయి లేకుండా సక్ర మంగా జమ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ ఆ జీవోను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలని అంగన్ వాడి మధ్యాహ్న భోజనం ఐకేపీ వీఓఏలు తదితర రంగాలలో స్కీం లలో పని చేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తి ంచి చట్టాలు అమలు చేయాలని కోరారు. సంఘ టిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలన్నీ పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కోర్కెల దినం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో హమాలీ యూనియన్ నాయకులు ఏ. రాజు, టీ. యాదన్న, తిరుపతి, తిమ్మప్ప, వీరేష్ మార్కు, రామకృష్ణ, అనూక్, రాజు, బజారిలి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజా దివాస్‌లో బాగంగా ఎస్పీ శ్రీనివాసరావు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేసిన తక్షణమే పోలీస్ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు అవసర మైనపుడు క్షణాలలో వచ్చే పోలీసు స్పందనపైనే ప్రదానంగా దృష్ట సాదిస్తానని ఎస్పీ సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యలయం లో ఎస్పీ స్వయంగా ప్రజదివాస్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జీలను సమర్పించారు. వారినీ అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రజ ఫిర్యాదులపై జిల్లా పోలీస్ కార్యాలయం లో డీ.ఎస్పీ,సర్కిల్ అధికారులతో చర్చించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషను లకు వచ్చిన బాదితుల ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో రిపోర్టు సబ్మిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమ వారం ప్రజాదివస్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించడం జరుగు తుందని అన్నారు. ప్రజలకు గ్రామాలలో అను మాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిన , మాదక ద్రవ్యాలు వినియోగం జరుగుతున్నా లేదా రవాణ చేస్తున్న, వెంటనే సంబం ధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలను కో రారు. ఈ రోజు వచ్చిన 18 ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి -07 , భర్తల వేధింపులకు సంబందించి 2, ప్లాట్స్ డబుల్ రిజిస్ట్రేషన్ కు సంబంధించి -02, ప్రేమ వివాహం చేసుకున్న అమ్మాయిని తల్లిదండ్రులు బలవంతంగా తీసుకెళ్ళారని, పక్కింటి వ్యక్తి వేదింపులకు గురి చేస్తున్నాడు అని, పొలంను కౌలు తీసుకున్నా వ్యక్తి పొలంలో ఇసుక తిశాడని, అప్పుగా తీసుకున్నా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని 04, ఇతర అంశాలకు సంబంధించి-04 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గట్టు మారేన్న, రాజు కోరారు. సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలు కస్తూర్బా గురుకుల వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాలు తెరచి మూడు వారాలు గడుస్తున్నా జిల్లాలో ఇప్పటివరకు కొత్త మెనూ ఏర్పాటు చేయలేదని , పాత మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యతలేని భోజనం పెడుతున్నారని విమర్శించారు. తక్షణమే కలెక్టర్ స్పందించి వసతి గృహాల్లో కొత్త మెనూ ఏర్పాటు చేయడానికి సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులను ఆదేశించాలని కోరారు. జిల్లాలో 29 ఎస్సీ ,ఎస్టీ, బీసీ వసతి గృహాలు ఉన్నాయని, వాటిలో విద్యార్థులు దాదాపు 4,000 మంది ఉన్నారని అన్నారు. వసతి గృహాలలో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలని , 9 వసతి గృహాలకు వార్డెన్లు లేక ఇన్‌చార్జీలతో కొనసా గిస్తున్నారని అన్నారు. బీసీ వసతి గృహాలకు ఫిల్టర్ నీటికోసం మిషన్ వచ్చిన ఉపయోగించడం లేదని, రాత్రి వేళల్లో కరెంటు పోతే విద్యార్థులు అంధ కారంలో ఉండకుండా ప్రభుత్వం నుంచి ఇన్వేటర్ వచ్చినప్పటికీ వాటిని ఉపయోగించడం లేదని, సోలార్ లైట్లు వచ్చిన వసతి గృహంలో బిగించలేదని అన్నారు. సొంత భవనాలు లేని వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాలలో మెస్ కమిటీ, స్పోర్ట్స్ కమిటీ లాంటి కమిటీలు ఏడు వేయాలని ఉన్న వార్డెన్లు కమిటీలు వేయకపోవడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని అన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణ జిల్లా అధికారులు చేయడం లేదని , దీంతో కొంతమంది వార్డెన్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత నెల 18 నుంచి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వేలో గుర్తించిన సమస్యలపై దశలవారీగా ఆం దోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నోట్ బు క్కులు ,దుస్తులు, దుప్పట్లు , పెట్టెలు, గ్లాసులు , ప్లేట్లు , చెప్పులు, బ్యాగులు , జామెట్రీ బాక్స్‌లు, పెన్నులు, పెన్సిళ్లు ఇంకా ఇవ్వలేదని అన్నారు. వసతి గృహాలలో స్నానపు గదులు మరుగుదొడ్లు లేక విద్యార్థులు మలమూత్ర విసర్జనకు ఆరుబయటకు పోతున్నారని వాపోయారు. వసతి గృహాలలో సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని కోరారు. లేనిచో విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విజయకుమార్ , ఎల్కూర్ సవరణ, కర్రెప్ప , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేత

ధరూర్ : కేటీదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన వీ.రాజుకు మెరుగైన వైద్య చికి త్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.లక్ష 10వేల ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, రాజేష్, తిమ్మారెడ్డి, శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకునేందుకు.. బారులు తీరిన.. విద్యుత్ వినియోగదారులు

నవ తెలంగాణ - ఉండవల్లి



200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా విద్యుత్ వినియోగదారులు దరఖాస్తు చేసుకునేందుకు స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో ఆన్‌లైన్ పరిశీలన కోసం విద్యుత్ వినియోగదారులు బారులు తీరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉచిత విద్యుత్‌ను పొందేందుకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుతో వచ్చి దరఖాస్తులు సమర్పించారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలోని ప్రజాపాలన కింద 9,664 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఉచిత విద్యుత్ కోసం దాదాపు 200 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వాటిని అన్నింటిని ఆన్లైన్లో నమోదు చేసి సరిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ పద్మావతమ్మ మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పొందేందుకు దరఖాస్తు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇంకా దరఖాస్తులు సమర్పిస్తున్నారని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి ..

నవ తెలంగాణ - గట్టు



గట్టు మండలం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీ.శే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యధుడు మహబూబ్ బాషా , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు గౌస్ , మాజీ ఆప్కో డైరెక్టర్ ఈరన్న , గడగుండు గోవిందు , గోపాల్ , చాగదొన సర్పంచ్ బుడ్డన్న , కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.